# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com



సోమవారం 18 మార్చి ,2024,పేజీలు 05

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్


## పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలి

**- ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరు తూచా తప్పకుండా పాటించాలి - ఎన్నికల కోడ్ ఉల్లంఘన ఫిర్యాదుల కోసం 24 గంటలు 1950 టోల్ ఫ్రీ కాల్ సెంటర్ ఏర్పాటు - సి - విజిల్ యాప్ ద్వారా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై ఫిర్యాదు చేయవచ్చు - జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రాజర్షి షా, జిల్లా ఎస్పి గౌస్ ఆలం**

**ఆదిలాబాద్ మార్చి 17 సూర్య మేజర్ న్యూస్**



రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా పాలనాధికారి రాజర్షి షా జిల్లా ఎస్పి గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి దిశ నిర్దేశించారు. తరువాయి...2లో

## రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్**

**మంచిర్యాల ప్రతినిధి,మార్చి17, సూర్య మేజర్ న్యూస్ :**



లోక్సభ ఎన్నికలు-2024 కార్యచరణ విడుదల అయిన నేపథ్యంలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మంచిర్యాల జిల్లాలో ఎన్నికలు సజావుగా సాగేందుకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలు, పోటీ చేయు అభ్యర్థులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో రామగుండం కమీషనర్ ఆఫ్ పోలీస్ ఎ.శ్రీనివాస్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి.రాహుల్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, ప్రత్యేక ఉప పాలనాధికారి (ఎల్.ఎ., ఆర్&ఆర్) డి.చంద్రకళ, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములు, జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లుతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, ఖర్చులు తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తరువాయి...2లో

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

**తానూర్,మార్చి 17,సూర్య మేజర్ న్యూస్**

మద్యానికి బానిసై యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నిర్మల్ జిల్లాలో తానూర్ మండలం లో వెలుగు చూసింది. వివరాల్లోకి వెళితే ఇలా ఉన్నాయి. ఎస్సై కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తానూర్ మండలం లోని ఉమ్రి (కె) గ్రామానికి చెందిన కదం (బాలాజీ) (35) అనే వ్యక్తి ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై సందీప్ తెలిపారు. మృతుడు గత కొంతకాలంగా మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తానూర్ పోలీసులు వెల్లడించారు.



## ఎన్నికల నియమాలిని రాజకీయ నాయకులు తప్పకుండా పాటించాలి

**- జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ మార్చి 17 సూర్య మేజర్ న్యూస్**




ఎన్నికల సంఘం నిబంధనలను ఆయా రాజకీయ పార్టీలు పాటించాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రాజర్షి షా అన్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన సందర్భంగా ఆదివారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో వి జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పి గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి లతో కలసి వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాజకీయ పార్టీల సమావేశాలకు, ర్యాలీలకు అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. ప్రశాంతవంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీలు సహకరించాలని అన్నారు. ఎన్నికల సందర్భంగా సువిధ పోర్టల్ లో రాజకీయ నాయకులు అనుమతులు తీసుకోవాలని, ర్యాలీల సందర్భంగా భారీ శబ్దంతో కూడిన డీజే సౌండ్ లు నిషేధమని తెలిపారు. ఎవరు కూడా వ్యక్తిగత దూషణలకు పాల్పడవద్దని స్వీయ నియంత్రణను కలిగి ఉండాలని సూచించారు. ప్రభుత్వ స్థలంలో ఉన్న రాజకీయ ప్రచార పోస్టర్లను వెంటనే తొలగించాలని ఆదేశించారు, ప్రైవేట్ ప్రాంతాలలో రాజకీయ పోస్టర్లు ఏర్పాటు చేస్తే వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని కోరారు. జిల్లా ఎస్పీ గౌస్ ఆలం మాట్లాడుతూ ఎన్నికల నియమ నిబంధనలను పాటించాలని అన్నారు. ఏమైనా అభ్యంతరాలు ఉంటే టోల్ ఫ్రీ నెంబర్ 8712659973 కి కాల్ చేయవచ్చని తెలిపారు.

## ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాతే తిరిగి ప్రజావాణి కార్యక్రమం ప్రారంభం

**- జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్**

**నిర్మల్ మార్చి 17, సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ (కోడ్ ) ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. తదుపరి ప్రజావాణి కార్యక్రమ వివరాలను ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత వెల్లడించడం జరుగుతుందని, ఇట్టి విషయాన్ని గమనించి ఎన్నికల కోడ్ ముగిసేంతవరకు ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలేవరూ రావద్దని కలెక్టర్ కోరారు.



# పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలి




( మొదటి పేజీ తరువాయి )

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి రాజర్షి షా మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం సాధారణ పార్లమెంట్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి కోరారు .భారత ఎన్నికల కమిషన్ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి షెడ్యూల్ విడుదల చేసిందని, ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఏప్రిల్ 18న వస్తుందని, ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఏప్రిల్ 26 వరకు నామినేషన్ల స్క్రూటినీ, ఏప్రిల్ 29 వరకు నామినేషన్ల ఉపసంహరణ గడువు ఉంటుందని, మే 13న పోలింగ్, జూన్ 4 న కౌంటింగ్ నిర్వహణ జరుగుతుందని అన్నారు.

### అర్హులైన ప్రతి ఒక్కరు ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవాలి

అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటర్ జాబితాలో తమ పేరు సరి చూసుకోవాలని, జాబితాలో పేరు లేని వారు ఏప్రిల్ 15 వరకు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవకాశం ఉందని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన మేర పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఓటర్ కు రెండు కిలోమీటర్ల రేడియస్ లో పోలింగ్ కేంద్రాలు ఉండేలా చర్యలు తీసుకున్నామని, అవసరమైన మేర బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, వివి ప్యాట్లు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఎన్నికల కమిషన్ సాధారణ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నాటి నుండి జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళి వర్తిస్తుందని అన్నారు.మతం, కులం, ప్రాంతంపై విద్వేషాలు పెంచే విధంగా వ్యాఖ్యలు చేయడం నిషేధమని, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడం, బెదిరింపులకు పాల్పడటం, తప్పుడు ప్రచారాలు చేయడంపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. రాజకీయ పార్టీలకు, నాయకులకు సమావేశాలు నిర్వహించు కునేందుకు సింగిల్ విండో సిస్టం ద్వారా అనుమతులు అందిస్తామని, ముందు ఎవరు దరఖాస్తు చేసుకుంటే వారికి అనుమతి ఉంటుందని, రాత్రి 10 గంటల నుంచి ఉదయం 6 గంటల వరకు లౌడ్ స్పీకర్లు వినియోగించడానికి వీలులేదని అన్నారు. రాజకీయ సమావేశాలు ఆలయాలు, మసీదులు, చర్చిలు, ప్రార్థన స్థలాలల్లో, పోలింగ్ కేంద్రాలకు 100 మీటర్ల పరిధిలో నిర్వహించరాదని కలెక్టర్ తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించేందుకు జిల్లాలో ఎం.సి.సి.సర్వేలెన్స్ బృందాలను,ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, వీడియో సర్వేలెన్సు బృందాలను, ఎం.సీ.ఎం.సీ కమిటీ, ఇతర కమిటీలను ఏర్పాటు చేశామని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిపై ఫిర్యాదులను ప్రజలు 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా, సి-విజల్ యాప్ ద్వారా చేయవచ్చని అన్నారు. జిల్లా కలెక్టరేట్లో ఫిర్యాదుల స్వీకరించేందుకు 24 గంటల కాల్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని, సి -విజల్ యాప్ లో లైవ్ వీడియో అప్ లోడ్ చేసిన 100 నిమిషాల గడువులోపు అధికారులు క్షేత్రస్థాయిలో చేరుకొని ఫిర్యాదు పై చర్యలు తీసుకుంటారని అన్నారు.రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్, ఫ్లెక్సీలు, హోర్డింగులు,ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో, బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ పెట్రోల్ బంక్ మొదలైన పబ్లిక్ ప్లేస్ లలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొలగిస్తామని కలెక్టర్ తెలిపారు.జిల్లాలో కరపత్రాలు, ఫ్లెక్సీలు, బ్యానర్లు ముద్రించే సమయంలో ప్రింటింగ్ ప్రెస్ ఫోన్ నెంబర్, అదేవిధంగా ఎవరు ప్రింట్ చేయమన్నారు వారి ఫోన్ నెంబర్ తప్పనిసరిగా పేర్కొనాలని అన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంగిస్తే ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951 ప్రకారం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని, వీటిని పరిగణలోకి తీసుకొని సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఎస్పీ గౌస్ ఆలం మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం తెలంగాణలో నాలుగో విడతలో పోలింగ్ జరుగుతుందని తెలిపారు. అక్రమ నగదు, లిక్కర్ సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో అవసరమైన మేర 6 చెక్ పోస్టులు ఏర్పాటు చేశామని, 24 గంటలపాటు గట్టి నిఘా ఉంచామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఎన్నికల దృష్ట్యా ప్రజలు ఆధారాలు లేకుండా 50 వేలకు మించి నగదు తో ప్రయాణించవద్దని, ప్రతిరోజు తనిఖీలలో జప్తు చేసిన సొమ్మును జిల్లా లో ఏర్పాటు చేసే గ్రీవెన్స్ కమిటీకి అప్పగిస్తామని, ఆధారాలు సమర్పించి గ్రీవెన్స్ కమిటీ నగదు విడుదల చేస్తుందని తెలిపారు. సమావేశంలో పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

**కడెం,మార్చి 17, సూర్య మేజర్ న్యూస్ :**



జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం కడెం మండల కేంద్రంలోని వారసంతతో పాటు స్థానిక బస్టాండ్ ప్రాంతంలో అదిలాబాద్ డిఎంహెచ్వో ఆదేశాల మేరకు నటరాజ్ కల్చరల్ మీడియా వారి కళాజాత ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఐవి ఎయిడ్స్ నిర్మూలనపై ప్రజలకు వివరించి పాటల ద్వార అవగాహన కల్పించారు. ఎయిడ్స్ నియంత్రణ పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన తప్పక కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఎల్ డబ్ల్యూ లత బృందం నాయకులు,సభ్యులు కత్లే శ్రీధర్, ఆనంద్, వీరేష్, దత్తు, ఉల్గేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికలు సజావుగా సాగేందుకు సహకరించాలి

**-జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్**



(మొదటి పేజీ తరువాయి )

ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ లోక్సభ ఎన్నికలలో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో 002-చెన్నూర్ (ఎస్.సి.), 003-బెల్లంపల్లి (ఎస్.సి.), 004-మంచిర్యాల శాసనసభ నియోజకవర్గాలలో 741 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఏప్రిల్ 18వ తేదీన లోక్సభ ఎన్నికల సంబంధిత గెజిట్ నోటిఫికేషన్ విడుదల అవుతుందని, నామినేషన్లు దాఖలు చేసేందుకు ఏప్రిల్ 25వ తేదీ ఆఖరు రోజు అని, 26వ తేదీన నామినేషన్లను పరిశీలించడం జరుగుతుందని, 29వ తేదీ వరకు నామినేషన్లు ఉపసంహరించుకోవ్చని, మే 13వ తేదీన పోలింగ్, జూన్ 4వ తేదీన కౌంటింగ్ కార్యక్రమాలు ఉంటాయని, జూన్ 6వ తేదీన ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని, అప్పటి వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని తెలిపారు. నామినేషన్ స్వీకరించే సమయంలో సి.సి. కెమెరాతో పాటు వీడియో చిత్రీకరణ ద్వారా రికార్డు చేయడం జరుగుతుందని, నిర్ణీత సమయంలోగా నామినేషన్లు దాఖలు చేయాలని తెలిపారు. నామినేషన్ దాఖలు చేయు సమయంలో భారత ఎన్నికల సంఘం నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని, నామినేషన్లను ఉపసంహరించుకోవాలనే అభ్యర్థులు నిర్ణీత సమయంలో ప్రక్రియ పూర్తి చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులు తమ నామినేషన్లను ఆన్లైన్ ద్వారా కూడా సమర్పించవచ్చని, అట్టి నామినేషన్ ప్రతిని సంబంధిత రిటర్నింగ్ అధికారికి నిర్ణీత పని వేళలలో అందజేయాలని తెలిపారు. ఎన్నికలలో పోటీ చేయు అభ్యర్థులు ఎన్నికల సంబంధిత ఖర్చుల నిర్వహణ కొరకు నామినేషన్ దాఖలు చేయడానికి ముందుగానే ప్రత్యేక బ్యాంక్ ఖాతా తెరువాలని, వివరాలు నామినేషన్లో నమోదు చేయాలని, ప్రతి చెల్లింపు లావాదేవీలను ఖాతా ద్వారా మాత్రమే చేయాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ప్రకారం అభ్యర్థికి గరిష్టంగా నిర్ధారించిన ఖర్చు పరిమితిని మించకుండా చూసుకోవాలని, ఎన్నికల ప్రచారం సందర్భంగా సభలు, సమావేశాలకు వినియోగించే సామాగ్రి, ప్రచారం కొరకు ఉపయోగించే కరపత్రాలు, పోస్టర్లు, ఫ్లెక్సీలు, హోర్డింగ్స్, స్పీకర్లు, ప్రకటనలు, సోషల్ మీడియాతో కలిపి ఇతరత్రా అన్ని రకాల ప్రచార సాధనాలకు నిర్దేశించిన ధరల ప్రకారం లెక్కించడం జరుగుతుందని తెలిపారు. కరపత్రాలు, పోస్టర్లు, ఫ్లెక్సీలపై ముద్రించే వారు / ఏజెన్సీ వివరాలు ఖచ్చితంగా ముద్రించాలని, లేని పక్షంలో ఎన్నికల నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రాజకీయ పార్టీలు తమ పార్టీ తరుపున ఒక బూత్ స్థాయి ఏజెంట్ను నియమించి నూతన ఓటరు నమోదు కొరకు పూర్తి స్థాయిలో సహకరించేలా చూడాలని తెలిపారు. పోలింగ్ రోజు ఓటర్లు తమ ఓటు హక్కును ప్రభుత్వంచే జారీ చేయబడిన 12 రకాల గుర్తింపు కార్డుల ద్వారా ఉపయోగించుకోవచ్చని, ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినట్లయితే సి- విజిల్ ద్వారా ఫిర్యాదు చేయవచ్చని, ర్యాలీలు, బహిరంగ సభలు, సమావేశాల నిర్వహణకు అనుమతి కొరకు సువిధ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, దినపత్రికలు, కేబుల్ ఛానళ్ళలో ప్రకటనల ప్రదర్శన కొరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. దివ్యాంగులకు, వయోవృద్ధులకు హోమ్ ఓటింగ్, ఎన్నికల విధులలోఉన్న వారికి పోస్టల్ బ్యాలెట్ అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అధికారులకు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు తదిరులు పాల్గొన్నా

# ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూ.చా. తప్పకుండా పాటించాలి

## ... జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్






**మంచిర్యాల,మార్చి17, సూర్య మేజర్ న్యూస్ :**

లోక్‌సభ ఎన్నికలు-2024 కార్యచరణ విడుదల అయిన నేపథ్యంలో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మంచిర్యాల జిల్లాలో ఎన్నికల నిర్వహణలో విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూ.చా. తప్పకుండా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి బదావత్ సంతోష్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాహుల్, జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, ప్రత్యేక ఉప పాలనాధికారి (ఎల్.ఎ., ఆర్&ఆర్) డి. చంద్రకళ, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు వి. రాములు, హరికృష్ణతో కలిసి జిల్లా అధికారులు, తహశిల్దార్లు, మున్సిపల్ కమీషనర్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో ఎన్నికల నిర్వహణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ లోక్‌సభ ఎన్నికలలో భాగంగా పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో 002-చెన్నూర్ (ఎస్.సి.), 003-బెల్లంపల్లి (ఎస్.సి.), 004-మంచిర్యాల శాసనసభ నియోజకవర్గాలలో 741 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఏప్రిల్ 18న లోక్ సభ ఎన్నికల సంబంధిత గెజిట్ నోటిఫికేషన్ విడుదల, 25వ తేదీ లోగా నామినేషన్ల దాఖలు, 26న నామినేషన్ల పరిశీలన, 29న నామినేషన్ల ఉపసంహరణ, మే 13న పోలింగ్, జూన్ 4న కౌంటింగ్ జరుగుతుందని, జూన్ 6వ తేదీన ఎన్నికల ప్రక్రియ ముగుస్తుందని, అప్పటి వరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉంటుందని తెలిపారు. భారత ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికలు-2024 కార్యచరణ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, 24 గంటల వ్యవధిలో ప్రతి ప్రభుత్వ భవనాలలో వివిధ రాజకీయ పార్టీలకు, నాయకులకు సంబంధించిన హోర్డింగులు, నాయకుల ఫోటోలు, వాల్ రైటింగ్స్ తొలగించాలని, 48 గంటల వ్యవధిలో ప్రభుత్వ ఆస్తులపై హోర్డింగులు, ఫ్లెక్సీలు, ఫోటోలు తొలగించాలని, ప్రైవేట్ స్థలాలో ఉన్న హోర్డింగులు, ఫ్లెక్సీలు, ఫోటోలను 72 గంటల్లో తొలగించాలని అధికారులను ఆదేశించారు. రాజకీయ పార్టీలు, వివిధ వర్గాలకు చెందిన ర్యాలీలు, సభల నిర్వహణకు అనుమతులు నిబంధనల ప్రకారం చేయాలని తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల మ్యాపింగ్ వివరాలు సమర్పించాలని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలకు అనుమతి అదే రోజు అందించే విధంగా ఎంసిఎంసి పని చేయాలని అన్నారు. శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించి నివేదికలను ప్రతి రోజు సమర్పించే విధంగా జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలో దివ్యాంగుల ఓటర్లను పోలింగ్ కేంద్రాల వారిగా మ్యాపింగ్ చేసుకోవాలని, పోలింగ్ కేంద్రాలలో త్రాగునీరు, లైటింగ్, ర్యాంపు, నీటి సరఫరాతో కూడిన టాయిలెట్లు, మౌలిక సదుపాయాలు కల్పించాలని, నామినేషన్లు స్వీకరించే సమయంలో రిటర్నింగ్ అధికారులకు భద్రత ఏర్పాటు చేయాలని, అభ్యర్థుల నుంచి నామినేషన్లు స్వీకరించే సమయంలో నిబంధనలు పాటిస్తూ నామినేషన్ పత్రాలను పూర్తిగా పరిశీలించాలని, సరిగ్గా నింపని పక్షంలో సదరు అభ్యర్థులకు వ్రాత పూర్వకంగా సమాచారం అందించాలని అన్నారు. ఖర్చుల పరిశీలకులు, సహాయ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్ - స్టాటిక్ సర్వేయలెన్స్ బృందాలు, వీడియో సర్వేయలెన్స్, వీడియో పరిశీలన బృందాలు, అకౌంటింగ్ బృందం, ఎక్సైజ్ బృందం, కంట్రోల్ రూమ్, జిల్లా గ్రీవెన్స్ సెల్, మీడియా సర్టిఫికేషన్, మానిటరింగ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున అధికారులు ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం వహించకుండా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని అన్నారు. నియోజకవర్గానికి 3 స్టాటిస్టికల్, 3 ఫ్లయింగ్ స్క్వాడ్ చొప్పున చెక్‌పోస్టుల వద్ద నియమించి నిఘా ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఎన్నికల సమయంలో జరిగే ప్రతి అంశాన్ని తప్పనిసరిగా వీడియో రికార్డింగ్ చేయాలని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు ఎన్నికల సంబంధిత ఫిర్యాదులపై స్పందించాలని, మద్యం, నగదు, కానుక పంపిణీపై ప్రత్యేక నిఘా ఉంచాలని, రాజకీయ పార్టీలకు సంబంధించి ఖర్చులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. జిల్లా కలెక్టరేట్లో 1950 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం జరిగిందని, సి- విజిల్ యాప్ ద్వారా అందిన ఫిర్యాదులపై స్పందించాలని తెలిపారు. జిల్లా పరిధిలో 50 వేల రూపాయల కంటే అధికంగా నగదు తరలించినట్లయితే తనిఖీలలో తగిన ఆధారాలు లేనట్లయితే సీజ్ చేయడం జరుగుతుందని, సరైన ఆధారాలు ఉన్నట్లయితే జిల్లా కలెక్టరేట్ భవనంలో ఏర్పాటు చేసి జిల్లా గ్రీవెన్ సెల్లో సంప్రదించినట్లయితే 24 గంటల్లో సంబంధిత నగదును విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. వీడియో సర్వేయలెన్స్ బృందాలు అనుమతి కలిగిన రాజకీయ పార్టీల సమావేశాలను రికార్డు చేయాలని, సమావేశాల సంబంధిత ఖర్చులపై ప్రత్యేక నిఘా ఉంచాలని, వీడియో చిత్రీకరించే సమయంలో వాయిస్, వీడియో సంబంధిత టైటిల్, తేదీ, ప్రాంతం, పార్టీ వివరాలు / అభ్యర్థి పేరు పూర్తి స్థాయిలో వివరాలు నమోదు చేయాలని తెలిపారు. ఎం.సి.ఎం.సి. బృందం పరిధిలో దినపత్రికలు, టి.వి. ఛానళ్ళు, మొబైల్ సందేశాలు, సోషల్ నెట్వర్క్లపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. కంప్యూటరైజేషన్, సైబర్ సెక్యూరిటీ, వెబ్‌కాస్టింగ్, శాంతిభద్రతల పరిరక్షణ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, ఖర్చుల పర్యవేక్షణ ఇతర ప్రతి అంశాన్ని నిరంతరం పర్యవేక్షించాలని, జిల్లాలోని రిటర్నింగ్ అధికారులు, నోడల్ అధికారుల సమన్వయంతో నివేదికలు సమర్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు

**తలమడుగు,మార్చి17, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతంగా ఉండాలని మా ఉద్దేశమని మాల సంక్షేమ సంఘం అధ్యక్షులు గుకుంటి క్రాంతి కుమార్ అన్నారు. తలమడుగు మండలంలోని లచ్చంపూర్ గ్రామంలో ఆదివారం మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపును డిఎంహెచ్ఓ సహకారం నిర్వహించడం జరిగింది. గ్రామంలో గల ప్రజలందరికీ ఉచిత వైద్యాన్ని అందించినందుకు స్థానిక మాజీ సర్పంచ్ ముల్కల గంగమ్మ రాజేశ్వర్ మాల సంక్షేమ సంఘం మండల శాఖను ఆరోగ్య సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేస్తూ శాలువులతో సత్కరించారు. మాల సంక్షేమ సంఘం ప్రజలే కాదు ప్రతి సంఘం వాళ్ళు ప్రతి పేద కుటుంబాలు బాగుపడాలి నిత్యం విద్య వైద్యం సంపదతో అందరూ బాగుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ముల్కల రాజేశ్వర్,అధ్యక్షులు గుకుంటి క్రాంతికుమార్,ప్రధాన కార్యదర్శి నిమ్మల గజానంద్,ఉపాధ్యక్షులు మేకల దత్తు,సంయుక్త కార్యదర్శి బొండ్ల రమేష్ , కార్యవర్గ సభ్యులు కాడే శ్రీనివాస్,ముఖ్య సలహాదారు గడుగు పోచన్న,సారంగుల రాజేశ్వర్ మెడికల్ సిబ్బంది డాక్టర్ వినిత్,శ్రీనివాస్, వెంకటమ్మ గ్రామస్తులు తదితరులున్నారు.




## ఉపాధ్యాయుడికి సర్ప్రైజ్ గిఫ్ట్ అందజేసిన చిన్నారులు

**తలమడుగు,మార్చి17, సూర్య మేజర్ న్యూస్ :**

తలమడుగు మండలంలోని కజ్జర్ల గ్రామంలో గల ఎంపీపీఎస్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వర్తిస్తున్న చిన్నయ్య పుట్టినరోజు తెలుసుకున్న 4 వ తరగతి చిన్నారులు ఆ ఉపాధ్యాయుడి పుట్టినరోజు సందర్భంగా కేక్ ని వాళ్లే స్వయంగా చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించి అనంతరం ఆ ఉపాధ్యాయుడి చిత్రపటాన్ని బహుమతిగా అందజేసి ఉపాధ్యాయుడి ఆశీర్వాదాలు అందుకున్న విద్యార్థులు. స్మార్ట్ ఫోన్లు వాడుతున్న రోజుల్లో ఉపాధ్యాయులను గౌరవిస్తూ వాళ్ల జన్మదిన వేడుకలను తెలుసుకొని మరి ఇలాంటి సర్ప్రైజ్ వేడుకలు జరుపుకోవాలని చూస్తుంటే ఆ పిల్లల పట్ల ఆ ఉపాధ్యాయుడు ఎంత మమేకమయ్యాడో ఈ వేడుకలు చూస్తుంటేనే తెలిసిపోతుంది. చిన్నారులు పుట్టినరోజు వేడుకలు చూస్తుంటే ఆ ఉపాధ్యాయుడు కళ్ళల్లోంచి ఆనంద భాష్పాలు వచ్చేస్తాయి నా మీద ఇలాంటి ఇంతటి ప్రేమ చూపిస్తున్న విద్యార్థులకు నేను ఎప్పుడు తోడగానే ఉంటానని చిన్నారులను హత్తుకొని ఈ ఏడాది నా పుట్టినరోజు నా జీవితంలో మర్చిపోలేని జ్ఞాపకంగా మిగిలిపోతుంది.



సూర్య

సోమవారం 18 మార్చి 29,2024

# ఎన్నికల సంబంధిత ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్

**మంచిర్యాల,మార్చి17, సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో జరగనున్న లోక్సభ ఎన్నికలు-2024 నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున ఎన్నికలకు సంబంధించిన ప్రతి అంశంపై అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. ఆదివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ కంట్రోల్ రూమ్ను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్లతో కలిసి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ఉల్లంఘన, ఇతర ఎన్నికల సంబంధిత ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని, 1950, సి-విజిల్తో పాటు ఆఫ్లైన్లో అందిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించే విధంగా సంబంధిత అధికారుల సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఎన్నికల విధులు కేటాయించబడిన




అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ఎలాంటి పొరపాట్లు లేకుండా విధి నిర్వహణలో అంకితభావంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరి కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలి

**నిర్మల్ మార్చి 17, సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అన్ని కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీ మేరకు బీసీ కులాలలో కేవలం 14 కులాలకు మాత్రమే కార్పొరేషన్ ఏర్పాటు చేసినప్పటికీ అందులో కుమ్మరి కులం లేకపోవడం దురదృష్టకరమనీ కుమ్మరి జాగృతి నిర్మల్ జిల్లా అధ్యక్షులు భూసారపు గంగాధర్ అన్నారు. చేతి వృత్తులపై ఆధారపడి జీవనం గడిస్తున్న కుమ్మరి కళాకారులకు కార్పొరేషన్



ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కుమ్మరులు ఆర్థికంగా ఎంతో వెనుకబడి, వృత్తిని నమ్ముకుని దుర్భర జీవనాన్ని గడిస్తున్నారని, కుమ్మరి వృత్తికి నూతన సాంకేతీకరణ జోడించనట్లయితే వృత్తి కనుమరుగయ్యే అవకాశం ఉన్నందున కార్పొరేషన్ ఏర్పాటు ద్వారా రాష్ట్రంలోని కుమ్మరులకు లబ్ధి చేకూరే అవకాశం ఉన్నట్లు వారు తెలిపారు.

# చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పై అనుచిత వాఖ్యలు చేస్తే ఖబర్దార్



**రామకృష్ణాపూర్, మార్చి 17, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్ బీఆర్ఎస్ నాయకులు చెన్నూర్ శాసన సభ్యులు వివేక్ వెంకటస్వామి పై శనివారం అనవసరమైన అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ఆదివారం కాంగ్రెస్ నాయకులు పత్రిక సమావేశం ఏర్పాటు చేసి తీవ్రంగా ఖండిస్తూ హెచ్చరిక జారీ చేశారు, ఈ సమావేశంలో పుల్లూరి సుధాకర్,పాలిగిరి కనకరాజు లు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ పై ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పై అనవసరమైన.. లేని పోని విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు మతిస్థిమితం లేని ప్యాకేజీ లీడర్లు కూడా వివేక్ ని విమర్శిస్తే విడ్డూరంగా ఉందని బీఆర్ఎస్ నాయకులకు చురకలు అంటించారు మరోసారి అనవసరంగా విమర్శిస్తే తగిన గుణపాఠం చెప్పక తప్పదని తెలియజేశారు, ఈ పెద్దపల్లి పార్లమెంట్ పరిదిలో ప్రతి ఎమ్మెల్యే నియోజవరం ప్రాంతాల్లో స్వర్గీయ వెంకటస్వామి ప్రస్తుత ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి చేసిన అభివృద్ధి మాత్రమే కనబుతుందని వారి చేసిన అభివృద్ధి పనులు ఈ ప్రాంతంలో ఎక్కడికి వెళ్లి చూసినా కనబడతాయనీ బీఆర్ఎస్ 10 సంవత్సరాల్లో చేసింది శూన్యమని ఈ ప్రభుత్వం ఏర్పడిన మూడు నెలల్లో ఇచ్చిన 6 గ్యారంటీ అమలు చేసి ప్రజల మధ్యలో ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తూంటే ప్రతి గ్రామంలో ఎమ్మెల్యే తిరుగుతూ అభివృద్ధి పనులు చేస్తుంటే ఈ బీఆర్ఎస్ నాయకులకు కండ్లు కనబడక ఓర్వలేక ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి దురమైతా ఉంటే పిచ్చెక్కి మతిస్థిమితం కోల్పోయి స్థానిక ఎమ్మెల్యే వివేక్ పై అనుచితలు వాఖ్యలు చేస్తున్నారని మరోసారి విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు, ఈ యొక్క కార్యక్రమంలో మరపల్లి రాజయ్య, పుల్లూరి కళ్యాణ్, రామకృష్ణా, అఫ్జల్ లాడెన్, మల్లేష్, వీరాస్వామి, మహిళ నాయకురాల్లు శారద , సునీత ,కమల, దీప, రాజేశ్వరి , మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జనక్ ప్రసాద్ కు దక్కిన కార్పొరేషన్ చైర్మన్ నామినేటెడ్ పదవి

**మందమర్రి టౌన్, మార్చి 17, సూర్య మేజర్ న్యూస్.**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రకటించిన కార్పొరేషన్ చైర్మన్ నామినేటెడ్ పదవుల్లో సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) సెక్రటరీ జనరల్, ఐఎన్టియుసి జాతీయ కార్యదర్శి, వేజ్ బోర్డ్ (జెబిసిసిఐ) ఐఎన్టియుసి శాశ్వత సభ్యులు బి జనక్ ప్రసాద్ ను రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ గా నియమించిందుకు గాను హర్షం వ్యక్తం చేసిన ఐఎన్టీయూసీ నేతలు. ఈ సందర్భంగా ఐఎన్టియుసి శ్రేణులు జనక్ ప్రసాద్ ను



శాలువా, గజమాలతో ఘనంగా సన్మానించి, పుష్పం గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనక్ ప్రసాద్ నియామకం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కోల్ బెల్ట్ ప్రాంత ఎమ్మెల్యేలకు, ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి సంజీవరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు దేవి భూమయ్య, కేంద్ర కమిటీ ఆర్గనైజింగ్ కార్యదర్శి రాంశెట్టి నరేందర్, ఏరియా కార్యదర్శులు దొరిశెట్టి చంద్రశేఖర్, బత్తుల వేణు, కేకే 5గని అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి హనుమండ్ల రాజేంద్రప్రసాద్, నాయకులు చక్రపాణి, కమల్, కన్నయ్య, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో క్రికెట్ లీగ్ పోటీలు ప్రారంభం



**బెల్లంపల్లి ,మార్చి 17 సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణా క్రికెట్ అసోసియేషన్ అధ్వర్యంలో ఆదివారం రోజు స్థానిక నెం.2 గ్రౌండ్స్ లో మంచిర్యాల జిల్లా స్థాయి సీనియర్ క్రికెట్ లీగ్ పోటీలు ప్రారంభం అయ్యాయి. ఈ లీగ్ పోటిలలో ప్రతిభ చూపిన క్రీడాకారులను జిల్లా టీం కు ఎంపిక చేస్తామని నిర్వాహకులు తెలిపారు . ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం లో జిల్లా కో ఆర్డినేటర్ అల్లం వెంకటేశ్వర్ ,సీనియర్ కోచ్ జాడి శేఖర్ ,కోచ్ ఎ . గౌతమ్ ,సీనియర్ క్రీడాకారులు వర్మ ,మోక్షనందం తదితరులు పాల్గొన్నారు .

# రాములు కుటుంబానికి ఆర్థిక చేయూత

**మందమర్రి టౌన్, మార్చి 17, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి మండలంలోని దుబ్బగూడెం గ్రామానికి చెందిన రత్నం రాములు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆదివారం పట్టణ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రత్నం రాములు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు జి దుర్గయ్య మాట్లాడుతూ రాములు మరణం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి భవన నిర్మాణ కార్మిక సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా రాములు కుటుంబ సభ్యులకు సంఘం ఆధ్వర్యంలో 10 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని, 25కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# నూతనంగా ఎన్నికైన బీసీ కార్పొరేషన్ చైర్మన్ కు మర్యాదపూర్వకంగా కలిసిన బండి ప్రభాకర్

**బెల్లంపల్లి టౌన్, మార్చి 17 సూర్య మేజర్ న్యూస్,**

హైదరాబాద్ లో శనివారం బీసీ కార్పొరేషన్ చైర్మన్గా ఎన్నికైన నుతి శ్రీకాంత్ గౌడ్ని గాంధీభవన్లో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన ,టీపీసీసీ స్టేట్ ఓబీసీ వైస్ చైర్మన్ బండి ప్రభాకర్ యాదవ్ మరియు నాగన వేణి



కృష్ణ, శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ నన్ను బీసీ కార్పొరేషన్గా నియమించిన ముఖ్యమంత్రి , రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు అని, బీసీ కులస్తులకు అలాగే అన్ని వర్గాలకు న్యాయమయ్యేలా నా వంతు బాధ్యత నేను నిర్వహిస్తానని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## పది పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

**చింతలమానేపల్లి ,మార్చి 17, సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం సోమవారం నుంచి నిర్వహించే పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎం ఈ ఓ సోమయ్య తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూర్బా, జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలల్లో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కస్తూర్బా పాఠశాలలో 124 మంది, జిల్లా పరిషత్ పాఠశాలలో 87మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని మొత్తం 211 విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన తెలిపారు. ఇందుకోసం రెండు పరీక్ష కేంద్రాల్లో ఇద్దరు సిఎస్లుగా కేజీబీవీలో జయరాజ్,జడ్పీ పాఠశాలలో హనుమంత్, ఇద్దరు డివో కేజీబీవీలో బుజంగరావ్,జడ్పీ పాఠశాలలో నాందేవ్లు వ్యవహరించనున్నారు.కాగా 2 సెంటర్లలో 15 మంది ఇన్విజిలేటర్లు, ఇద్దరు సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లను తీసుకు వెళ్ళరాదని, పరీక్షలు మాస్ కాఫీ జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా కెరీర్ గైడెన్స్ సెంటర్ ప్రారంభం

**బోథ్ మార్చ్ 17,సూర్య మేజర్ న్యూస్**

బోథ్ మండల కేంద్రంలో కొత్తగ నెలకొల్పిన యూ టర్న్ కెరీర్ నెక్సస్ సెంటర్ ను ఆదివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, కాంగ్రెస్ పార్టీ బోథ్ నియోజక వర్గ ఇన్చార్జి అడే గజేందర్ లు ప్రారంబించారు. ఈ సందర్భంగా అనిల్ జాదవ్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే వివిధ పోటీ పరీక్షలకు ఆన్లైన్ లో తరగతుల నిర్వహణ, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో గల ఉద్యోగ ఉపాధి అవకాశాలు, రాజకీయ వ్యూహాలు, వ్యాపార మార్గాలు, తెలిపేందుకు ఇలాంటి సెంటర్ ను బోథ్ లో ఏర్పాటు చేయడం అభినందనీయమనీ అన్నారు. అనంతరం అడే గజేందర్ మాట్లాడుతూ వివిధ రంగాలలో రాణిస్తున్న వారి ఇంటర్వ్యూలను తీసుకునే విధంగా సెంటర్ ను ఏర్పాటు చేయడం శుభ పరిణామమని ఈ సందర్భంగా నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో బోథ్, నేరడి గొండ ల ఎంపీపీ లు తుల శ్రీనివాస్, రాథోడ్ సజన్, బోథ్ మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, డాక్టర్ రవీంద్ర ప్రసాద్, విశ్రాంత ఉపాధ్యాయులు జీవన్ రెడ్డి, రమేష్ బాబు, సదానందం, సెంటర్ నిర్వాహకులు అల్లం సాయి కృష్ణ, అడెపు నరేష్, రమణ గౌడ్ గొడిసెల, తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు

**కాగజ్ నగర్, 17 మార్చి, సూర్య మేజర్ న్యూస్:**

పట్టణం లోని న్యూ కాలనీ లో గల అయ్యప్ప స్వామి దేవాలయం 22వ వార్షికోత్సవ మహోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అయ్యప్ప స్వామి కృప వల్ల మన ప్రాంతం సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. అదే విధంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ కూడా అయ్యప్ప స్వామి దేవాలయ వార్షికోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## రజాకార్ సినిమా తెలంగాణ చరిత్ర తెలియజేసేలా ఉంది

### -నిర్మల్ జిల్లా జనసేన పార్టీ నాయకులు సుంకేట మహేష్ బాబు

**భైంసా,మార్చ్ 17,సూర్య మేజర్ న్యూస్**

రజాకార్ సినిమా తెలంగాణ చరిత్ర దేశమంతా తెలిసేలా,తెలంగాణ ప్రాంతంలో రజాకార్ల హింస ఖండ ను అచ్చు గుద్ది నట్టు దర్శకుడు యట సత్యనారాయణ చాలా అధ్భుతంగా తెరకెక్కించారని జనసేన పార్టీ నాయకులు సుంకేట మహేష్ బాబు కొనియాడారు.ఆనాటి కాలంలో రజాకార్లకు వ్యతిరేకంగా జల్,జంగల్,జమీన్ అంటూ పోరాటం చేసిన కొమరం భీం,తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికిన దొడ్డి కొమురయ్య,భూమికోసం,భుక్తి కోసం,పేదవారి మనుగడ కోసం పోరాడిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వంటి పోరాట యోధుల జీవిత ఘట్టాలు నేటి యువతకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.వీరితో పాటుగా పవర్ కిషన్ పటేల్,ముత్యం,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చిన్ననాటి మిత్రుల ఆర్థిక సహాయం

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్:**

ఖానాపూర్ మండలంలోని దిలావర్పూర్ గ్రామానికి చెందిన సల్ల రాజు కుటుంబానికి అతని చిన్ననాటి మిత్రులు ఆదివారం రోజున ఆర్థిక సహాయం అందించి అండగా నిలిచారు. సల్ల రాజు ఇటీవల గుండెపోటుతో హఠాన్మరణానికి గురయిన విషయం తెలిసిందే.



అతను జీవనోపాధికై విదేశాలకు వెళ్లి వచ్చిన 15 రోజులకే చనిపోవడంతో కుటుంబలో రోదనలు మిన్నంటాయి. కుటుంబానికి పెద్ద దిక్కు లేకుండా పోవడంతో, రాజు కుటుంబ పరిస్థితి తెలుసుకున్న అతని మిత్రులు అందరూ ఏకమై 25,500 రూపాయలను సల్ల రాజు కూతురు పేరు మీదుగా ఫిక్స్డ్ డిపాజిట్ చేయించి, చల్ల రాజు భార్య జ్యోతి కి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మలపల్లి నరేష్, అజీమ్, కృష్ణమూర్తి, కాలేరి దివాకర్, డి రాజేశ్వర్, సంద రాకేష్ ,వేల్పుల అశోక్, ఆడెపు శ్రీనివాస్, సునీల్, మేసు గంగేశ్వర్, జలంధర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు

### - నిమిషం నిబంధన ఎత్తివేత - 5 నిమిషాలు ఆలస్యం అయిన పరీక్షకి అనుమతి

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్తో పాటు కడెం, పెంబి, దస్తురబాద్ మండలాలలోనీ పదవ తరగతి విద్యార్థుల వార్షిక పరీక్షలకు అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేశామని మండల విద్యాధికారి మధుసూదన్ తెలిపారు. పదవ తరగతి విద్యార్థులకు నేటి నుండి మొదలుకుని ఈ నెల 30 వరకి పరీక్షలు కొనసాగుతాయని తెలిపారు. విద్యార్థులు పరీక్షా కేంద్రాలకి గంట ముందు గానే చేరుకోవాలని అన్నారు. పరీక్ష సమయం ఉదయం 9.30 గం. ల నుండి 12.30 గం. ల వరకు కొనసాగుతుంది అని అన్నారు.

## విద్యార్థి మృతికి కారణం అయిన మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలి- విద్యార్థి సంఘం నాయకులు.

**మంచిర్యాల టౌన్,మార్చ్ 17,సూర్య మేజర్ న్యూస్:**

మంచేరియల్ పట్టణంలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దమయంతి ని సస్పెండ్ చేయాలని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుమ్మిడి గోపాల్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తు,విద్యార్థులు అనారోగ్యంతో ఉన్న పట్టించుకోకుండా,వారికి ఇష్టంవచ్చినట్లు వ్యవహరిస్తూ విధ్యార్జి వహిదా మృతికి కారణం అయ్యారు.ఇలాంటి ప్రిన్సిపాల్ ను తక్షణమే విధులనుంది తొలగించి సస్పెండ్ చేయాలని నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జుమ్మిడి గోపాల్ డిమాండ్ చేశారు. సంఘాల ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేసేవరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.



## సరిహద్దు చెక్ పోస్ట్ ఏర్పాటు

**చింతలమానేపల్లి,17 మార్చి, సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలోని గూడెం గ్రామ సమీపంలో గల రాష్ట్ర సరిహద్దులో చెక్ పోస్ట్ ను ఎస్సై నరేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ నేపథ్యంలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తామని ఎన్నికల కోడ్ నిబంధనలు ప్రతీ ఒకరు తప్పకుండా పాటించాలని సూచించారు ఆయన వెంట పోలీస్ సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది ఉన్నారు.

## పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం




**రామకృష్ణాపూర్, మార్చి 17, సూర్య మేజర్ న్యూస్**

పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షులు వనం సత్యనారాయణ సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఆదివారం రోజున ఉదయం 11 గంటలకు రామకృష్ణాపూర్ రాజీవ్ సెంటర్ లో పాలాభిషేకం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు, వారం రోజుల క్రితం జరిగిన క్యాబినెట్ సమావేశంలో పద్మశాలి కుల బాంధవులు ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్నటువంటి పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆశ పడుతున్న తరుణంలో ఇప్పుడు ఉన్నటువంటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన క్యాబినెట్ మంత్రులు తీసుకున్న నిర్ణయం మేరకు పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షించ దగ్గ విషయం అందు నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. ఈ యొక్క కార్పొరేషన్ ద్వారా అట్టడుగున ఉన్నటువంటి సమస్త పద్మశాలి కుల బాంధవులు కూడా బాగుపడతారని మేము ఆశిస్తూ వారి యొక్క కార్పొరేషన్ కు ఏర్పాటు చేయడమే కాకుండా జనాభా ప్రాతిపదిక ఈ యొక్క కార్పొరేషన్కు కు తగిన నిధులు వనరులను సమకూర్చాలని ఒక 2000 ప్యాకేజీని కేటాయించాలని కోరుతున్నాము ఈ యొక్క కార్పొరేషన్ బలోపేతం చేయడానికి తగిన నియమ నిబంధనలు ఏర్పాటు చేస్తూ ప్రతి పేదవారికి అందే విధంగా మరి నిధులను కేటాయించాలని మరోసారి కోరుతున్నాము ఏర్పాటు చేసినందుకు మరోసారి వారికి మేము ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో కోశాధికారి వేముల వెంకటేశం గారు ఉపాధ్యక్షులు అక్క పెల్లి సమ్మయ్య, స్టీరింగ్ కమిటీ నాయకులు ఆడేపు లక్ష్మణ్, బూర సారంగపాణి, వేముల హరిప్రసాద్ మెరుగు శంకర్ నల్గొండ సత్యం గాజంగి సంతోష్ చిదురాల రాజేందర్ సదయ్య కుమార్ పరికిపండ్ల భరత్ పురుషోత్తం వేముల బండి మల్లేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## బీజేపీలో చేరిన టీబిజికేస్ నాయకులు

**రామకృష్ణాపూర్, మార్చి 17, సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి సమక్షంలో శ్రీరాంపూర్, క్యాతన్ పల్లి మున్సిపాలిటీ నుండి టీబిజికేస్ నాయకులు టీబీజీకేఎస్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి చాట్ల అశోక్, టిఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి కట్ట ఈశ్వర్ చారి, జీడి ప్రభాకర్, కుమార స్వామి, పలువురు యువకులు బీజేపీ పార్టీ లో చేరడం జరిగింది వారికి బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు రఘునాథ్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో చెన్నూర్ అసెంబ్లీ కన్వీనర్ అక్కల రమేష్, రామకృష్ణాపూర్ పట్టణ అధ్యక్షులు వేములఅశోక్, మందమర్రి రూరల్ అధ్యక్షులు సుంకరి రాజేందర్, వైద్య శ్రీనివాస్ . ఠాకూర్ ధన్సింగ్, బంగారు వేణుగోపాల్, కళ్యాణపు రమేష్. మాసు సత్యనారాయణ . బంగారి ప్రసాద్ .ఓరుగంటి సాయి కృష్ణ.తదితరులు పాల్గొన్నారు.

